**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 27 జూన్, 2023.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం : పోలవరం నిర్వాసితులకు నష్ట పరిహారం, ముంపు ప్రాంతాల పేరుతో సంక్షేమ కార్యక్రమాలు ఆపకుండా అమలు చేయాలని కోరుతూ...**

**అయ్యా!**

పోలవరం నిర్వాసితుల పునరావాసం కోసం గత వారం రోజులుగా నేను వందలాదిమంది ముంపు బాధితులతో కలిసి ముంపు గ్రామాల్లో పాదయాత్ర చేస్తున్నాను. జూన్ 24, 25 తేదీలలో చింతూరు మండలంలో పర్యటించాను. ఈ గ్రామాల ప్రజల్లో తీవ్రమైన ఆందోళన ఉన్నది. ఏది ముంపు గ్రామం, ఏది కాదు అనే విషయంలో స్పష్టత లేదు. చింతూరు మండలంలో 45 కాంటూరులో ఉన్న ఐదు గ్రామాలను మొదట ప్రాధాన్యత గ్రామాలలో చేర్చారు. కానీ అవే కాకుండా 2022 జూలై నెలలో వచ్చిన వరదలలో మునిగిన 22 గ్రామాలను కూడా 41.15 కాంటూరులో చేర్చి తక్షణమే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం పునరావాసం కల్పించాలి. మొదటి ప్రాధాన్యత గ్రామాలు అని చెప్పినచోట్ల మూడు ఆప్షన్లు ఇచ్చి వాటి ప్రకారం ఇల్లు లేదా ఇంటి స్థలము లేదా నగదు మొత్తం మూడు లక్షల 75 రూపాయల విలువచేసే ప్యాకేజీని ప్రకటిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. మీరు పునరావాసం కోసం రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించారు. అది ఇంతవరకు అమల్లోకి రాలేదు. అందువల్ల పెరిగిన ధరలుకనుగుణంగా ఆర్ఆర్ ప్యాకేజీ కింద ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇవ్వాలి. దానితోపాటు ఇంటికి ఇల్లు, భూమికి భూమి కల్పించాలి. ఈ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కోసం ఐటిడిఏ ఉన్నప్పటికీ ఒక ఐఏఎస్ అధికారిని కూడా ఇంతవరకు పిఓగా నియమించలేదు. తరచుగా మారుస్తుండటం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి దెబ్బతింటున్నది.

గత సంవత్సరం వచ్చినటువంటి వరదల్లో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈసారి వరదల కన్నా ముందే గ్రామస్తులను అలర్ట్ చేయాలి. చాటింపులు వేయించాలి. వరదలు వచ్చినప్పుడు ప్రభావితమయ్యే కుటుంబాలు సామాన్లను ప్రభుత్వమే తరలించాలి. ముఖ్యంగా ఫ్లడ్ షెల్టర్స్ ను ఏర్పాటు చేయాలి. టార్పాలిన్, కిరోసిన్ కొవ్వొత్తులు, ఆహార ధాన్యాలు, నిత్యవసర వస్తువులను ముందుగానే స్టాక్ పెట్టుకొని వెంటనే సహాయం ఉండేటట్టు చూడాలి. ఈ మండలంలో చట్టి నుండి సింగన్నగూడెం, తులసి పాక నుండి కొండపల్లి, అల్లిగూడెం నుండి సూరన్నకు, మేకవారి గూడెం నుండి బురద గూడెం వరకు రహదారులు వేయాల్సిన అవసరం ఉన్నది. మునక ప్రాంతాల పేరుతో అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం లేదు. గత సంవత్సరం పడిపోయిన ఇళ్ళు ఇప్పటికే పూర్తిగా పునరుద్ధరించుకోలేని స్థితిలో ప్రజలు ఉన్నారు. పడిపోయిన ఇంటికి రూ.10,000 ఇస్తామని మీరు చేసిన వాగ్దానం 10-15% మాత్రమే అమలైంది. 85-90 శాతం మంది ప్రజలకు ఇప్పటికీ ఎటువంటి సహాయం అందలేదు.

కావున రాబోయే వరదలను దృష్టి పెట్టుకొని ముందస్తుగా సహాయ చర్యలు చేపట్టాలని, మునిగిపోనున్న గ్రామాలకు తక్షణ సహాయం అందించేందుకు సన్నాహాలు చేయాలని, 2013 పునరావాస చట్టం ప్రకారం కాంటూరుతో నిమిత్తం లేకుండా గత వరదల్లో మునిగిన గ్రామాలు అన్నిటికీ కల్పించాలని మిమ్మల్ని కోరుతున్నాను. మీరు తక్షణమే స్పందించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టగలరని ఆశిస్తున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి